ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం 05 సెప్టెంబర్ 2026

## టీచర్లకు మోదీ క్లాస్.. పిల్లల టాలెంట్‌పై ఫోకస్!

### స్క్రీన్ టైమ్ తగ్గించాలి.. స్పోర్ట్స్ వైపు మళ్లించాలి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**



ఇయ్యాల దేశమంతా టీచర్స్ డే దుమ్మురేపుతుండగా.. ప్రధాని నరేంద్ర మోదీ నేషనల్ టీచర్స్ అవార్డు విజేతలతో స్పెషల్‌గా ముచ్చటించారు. చదువులో వెనుకబడిన పిల్లల్లోనూ ఏదో ఒక టాలెంట్ దాగుంటదని.. దాన్ని గుర్తించి బయటకు తీసే బాధ్యత టీచర్లదేనని చెప్పారు. ప్రతి బిడ్డలో ప్రత్యేక సామర్థ్యం ఉంటుందని, దాన్ని డెవలప్ చేయాలని సూచించారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న టీచర్ మాటలను మోదీ అభినందించారు. తాను వారణాసి ఎంపీగా ఉన్నప్పుడు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఇక పిల్లల్లో పెరుగుతున్న మొబైల్ మోజుపై మోదీ టెన్షన్ వ్యక్తం చేశారు. స్క్రీన్ టైమ్ తగ్గించి.. పిల్లలను ఆటలు, క్రీడల వైపు మళ్లించాలని సూచించారు. స్కూళ్లలో క్రియేటివిటీ పెంచే కార్యక్రమాలు జోరుగా జరపాలన్నారు.



# సభకు సై.. సమరానికి సై సై !

అసెంబ్లీ సమావేశాలతో తెలంగాణ రాజకీయాల్లో గరం గరం కుస్తీకి రంగం సిద్ధమైంది. గులాబీ దండు దూకుడుగా ముందుకొస్తే.. హస్తం పార్టీ ఎదురుదాడికి రెడీ

- ఎల్లుండి అసెంబ్లీ షురూ..
- గులాబీ--హస్తం మధ్య గరం గరం కుస్తీ!
- అసెంబ్లీ సెగతో తెలంగాణ పాలిటిక్స్ హీట్
- సర్కార్‌ను ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ పక్కా స్కెచ్.
- కౌంటర్‌కు కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్!.......

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

**తెలంగాణ పాలిటిక్స్‌లో మళ్లీ అసెంబ్లీ గరం షురు అవుతోంది... ఈ నెల 7న సోమారం నుంచి శాసనసభ సమావేశాలు షురూ కానుండటంతో గులాబీ వర్సెస్ హస్తం ఫైట్‌కు తెరలేచింది. ఒక పక్క ప్రభుత్వం తన పథకాలు, అభివృద్ధి పనులు, సంక్షేమంపై లెక్కలు చెప్పేందుకు రెడీ అవుతుంటే.. మరో పక్క ప్రతిపక్ష బీఆర్ఎస్ సర్కార్‌ను ఇరుకున పెట్టేందుకు అస్త్రాలు రెడీ చేసుకుంటోంది.**

**గులాబీ దండు.. సర్కార్‌కు గట్టి ఝలక్!**

ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీలు, పథకాల అమలు, రైతులు, ఉద్యోగాలు, నిరుద్యోగులు తదితర అంశాలను సభలో లేవనెత్తేందుకు బీఆర్ఎస్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు.. మంత్రులను టార్గెట్ చేసి సభలోనే సర్కార్‌ను కడిగిపారేయాలని గులాబీ వ్యూహం రచిస్తోంది.

**హస్తం పార్టీ కూడా ఫుల్ ప్రిపేర్!**

బీఆర్ఎస్ దూకుడుకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు అధికార కాంగ్రెస్ కూడా ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. గత బీఆర్ఎస్ పాలనను టార్గెట్ చేస్తూనే.. తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు పెట్టేందుకు రెడీ అవుతోంది. ప్రతిపక్షం లేవనెత్తే ప్రతి అంశానికి సభ వేదికగానే కౌంటర్ ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తోంది.

**ఎవరిది ఎత్తు..ఎవరిది పైఎత్తు?**

ఈసారి సమావేశాలు కేవలం బిల్లులు, చర్చలకే పరిమితం కాకుండా రాజకీయ రణరంగంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. ఒకవైపు బీఆర్ఎస్.. మరోవైపు కాంగ్రెస్. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలితే సభ బయట కూడా పొలిటికల్ హీట్ మరింత పెరిగే అవకాశముంది.

**బిల్లుల కంటే.. బిగ్ ఫైట్‌పైనే ఫోకస్!**

సమావేశాల్లో కీలక అంశాలపై చర్చలు జరగనున్నప్పటికీ.. అసెంబ్లీ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే వాగ్వాదంపైనే అందరి చూపు. ఎవరు ఎవరిని కార్నర్ చేస్తారు..? ఎవరి కౌంటర్‌కు ఎవరి దగ్గర జవాబు ఉంటుంది అన్నదే ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

**సభలో సీన్.. బయట సీన్!**

ఎల్లుండి 7 నుంచి మొదలయ్యే అసెంబ్లీ సమావేశాలతో తెలంగాణ రాజకీయాల్లో గరం గరం కుస్తీకి రంగం సిద్ధమైంది. గులాబీ దండు దూకుడుగా ముందుకొస్తే.. హస్తం పార్టీ ఎదురుదాడికి రెడీ అవుతోంది. దీంతో ఈసారి అసెంబ్లీలో సభ కంటే సమరమే ఎక్కువ కనిపించేలా ఉంది!

## కేసీఆర్ బాటలో రేవంత్ సర్కార్..

### భూములు అమ్ముడే లక్ష్యమంటూ కిషన్‌రెడ్డి ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5**



:హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో బీజేపీ నిర్వహించిన మహాధర్నాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. కేసీఆర్ సర్కార్‌లాగే సీఎం రేవంత్‌రెడ్డి కూడా రాష్ట్ర భూములు అమ్మడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని ఆరోపించారు. అన్ని అనుమతులున్న భూములను సైతం కావాలనే 22ఏ నిషేధిత లిస్టులో పెట్టారని మండిపడ్డారు.దాదాపు 60 లక్షల ఎకరాలకు పైగా భూములను 22ఏలో చేర్చి సామాన్యులను లఫడాలో పడేశారని విమర్శించారు. కమీషన్ల కోసమే పేదల భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకే పంచుతామని హెచ్చరించారు. 22ఏ సమస్యపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తామని, పేదల భూములకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.

## కొత్త ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్..

### ఫామ్-8 కోసం మూడు సెంటర్లలో రామన్‌గౌడ్ పరిశీలన



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఈరోజు, రేపు, వచ్చే శని, ఆదివారాల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్, ఫామ్-8 దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంది. కానీ దీనిపై బీఎల్‌ఓలు, ఎలక్షన్ కమిషన్ నుంచి సరైన ప్రచారం లేకపోవడంతో.. చాలాచోట్ల బీఎల్‌ఓలు బూత్‌లలో కనిపించడం లేదని హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం డివిజన్‌లోని మూడు సెంటర్లను సందర్శించిన ఆమె.. అక్కడి ప్రజలకు ఓటర్ల నమోదు, ఫామ్-8పై అవగాహన కల్పించారు. సంబంధిత ఈఆర్ఓ శంకర్‌తో కూడా మాట్లాడారు.

## ఆటో ఎక్కితే జేబుకు షాక్..

### మీటర్ ఛార్జీ ఇక డబుల్ ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**



తెలంగాణలో ఆటో ప్రయాణికులకు త్వరలో చార్జీల షాక్ తగలనుంది. ఆటో ఛార్జీలు పెంచాలని అధికారుల కమిటీ సిఫార్సు చేస్తూ రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. ప్రభుత్వం ఓకే చేస్తే కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. కొత్త ప్రతిపాదన ప్రకారం తొలి 1.6 కిలోమీటర్లకు రూ.30, ఆ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయాలని సూచించారు. వెయిటింగ్ ఛార్జీ నిమిషానికి 75 పైసలు, రాత్రివేళ సాధారణ ఛార్జీపై 50 శాతం అదనం ఉండాలని సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఇంధనం, బీమా, మెయింటెనెన్స్ ఖర్చులు పెరిగినందున ఛార్జీలు పెంచాలని ఆటో యూనియన్లు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. కొత్త రేట్లు వస్తే రోజూ ఆటోలు వాడే ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలపై అదనపు భారం పడే చాన్స్ ఉంది.

## ఓటు హక్కుపై రేవంత్ ఫోకస్.. ప్రతి ఓటూ గట్టిగ ఉండాలె..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**




ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే అసలైన పవర్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పార్టీ నేతలు, కార్యకర్తలతో భేటీ అయిన ఆయన.. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల లిస్టులో ఉండేలా జాగ్రత్త పడాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రాజకీయ కోణంలో కాకుండా ప్రజల ఓటు హక్కుతో ముడిపడిన అంశంగా చూడాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా చెక్ చేసి, అర్హుల పేర్లు ఉన్నాయో లేదో గ్రౌండ్‌లోనే నిర్ధారించుకోవాలని ఆదేశించారు. చిన్నచిన్న వివరాల కారణంగా అర్హులైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఎస్ఐఆర్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన సీఎం.. బీజేపీ తీరుపై విమర్శలు చేశారు. తెలంగాణలో ఎలాంటి లఫడాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## సురేఖ అవుట్.. ఎవరు ఇన్?..

### హైకమాండ్ దగ్గర మ్యాటరే లేదంట!



2లో..

## ఎస్ఐఆర్ గడువు పెంచండి..

### సీఈసీకి సుదర్శన్ రెడ్డి లేఖ!

2లో..




## 35 ఏండ్ల తర్వాత.. అన్న దొరికిండు!

### సర్ లిస్టులో పేరు వెతికితే.. బంధమే దొరికింది!




2లో..

## బొమ్మనే తల్లనుకుంది.. లేగదూడ తపనకు కన్నీళ్లు!

3లో..




## హైదరాబాద్‌లో ఏఐ దమాకా..

### రూ.70 వేల కోట్ల పెట్టుబడుల హంగామా!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5: హైదరాబాద్ వేదికగా దేశంలోనే అతిపెద్ద, అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ప్రతినిధులతో శనివారం సచివాలయంలో భేటీ అయిన సీఎం.. 250 ఎకరాల్లో 1,000 మెగావాట్ల సామర్థ్యంతో క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ప్రాజెక్టుపై హైపర్‌వాల్ట్, భాగస్వామ్య సంస్థలు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయని చెప్పారు. ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ పవర్ భవిష్యత్తులో కీలక మౌలిక వసతులుగా మారనున్నాయని సీఎం పేర్కొన్నారు.

## టీచర్లను ఆదర్శంగా తీస్కోండి..

### జీవితంలో టాప్‌కి పోండి: ఆవుల నిరంజన్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 5: అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లోని హైమావతి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నిరంజన్ మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను ఈజీగా చేరుకోవచ్చన్నారు. మనకు తెలియని విషయాలను బోధిస్తూ, చదువులో ఎదురయ్యే ఇబ్బందులను తొలగిస్తూ ముందుకు నడిపించే గురువు తల్లిదండ్రులతో సమానమన్నారు. గురువులను గౌరవించి, వారి మాట వింటే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
శనివారం 05 సెప్టెంబర్ 2026


# స్మృతి దూకుడు.. రికార్డులే బద్దలు!

## మిథాలీ రికార్డు ఔట్.. 18వ సెంచరీతో కొత్త చరిత్ర!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

ఆసియా కప్‌లో ఇండియా లేడీస్ అదరగొట్టిన్రు. గురువారం హాంకాంగ్‌పై 137 రన్స్ తేడాతో దుమ్మురేపి భారీ విక్టరీ కొట్టిన టీమిండియా.. టీ20ల్లో రెండో బిగ్గెస్ట్ గెలుపు నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన మస్త్ ఇన్నింగ్స్ ఆడింది. 64 బాల్స్‌లోనే 124 రన్స్ కొట్టి సెంచరీతో కదం తొక్కింది. దాంతో ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన మహిళా బ్యాటర్‌గా స్మృతి కొత్త రికార్డు క్రియేట్ చేసింది. 10,880 రన్స్‌తో మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్ (10,868)ను వెనక్కి నెట్టింది. అంతేకాదు.. 18వ ఇంటర్నేషనల్ సెంచరీతో మహిళల క్రికెట్‌లో అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్‌గానూ స్మృతి చరిత్రకెక్కింది. ఆసియా కప్ టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డునూ తన ఖాతాలో వేసుకుంది.



# కేసీఆర్‌తో పెట్టుకుంటే.. సీన్ రివర్స్!

## రేవంత్‌కు కేటీఆర్ వార్నింగ్.. కాంగ్రెస్‌పై ఫుల్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

"తిన్నది అరగక కేసీఆర్ రాజీనామా అంటున్నరు.. రాజీనామా చేయాలంటే 100 రోజుల్లో 1000 రోజులు మోసం చేసిన రేవంతే చేయాలి" అంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కరీంనగర్‌లో జరిగిన 'యువ సమరభేరి'లో కాంగ్రెస్ సర్కార్‌పై దుమ్మెత్తిపోశారు. 420 హామీలు ఇచ్చి మాట తప్పినందుకు రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలన్నారు. 2006లో ఇదే కరీంనగర్‌లో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తే కాంగ్రెస్‌కు దెబ్బ తగిలిందని.. ఇప్పుడు కేసీఆర్‌తో పెట్టుకుంటే అదే సీన్ రిపీట్ అవుతుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ బదులు స్కాం క్యాలెండర్ నడుస్తోందని, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూటీలు, ఉద్యోగాల హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సెషన్‌లో సర్కార్‌ను గల్లా పట్టి నిలదీస్తామని స్పష్టం చేశారు.

# బచ్చాల భవిష్యత్తు మీ చేతుల్లోనే..

## పెండింగ్ లఫడాలన్నీ సెట్ చేస్తా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**



తల్లిదండ్రులతో సమానంగా బచ్చాల భవిష్యత్తుకు పునాది వేసేది టీచర్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మాట్లాడిన ఆయన.. క్లాస్‌రూమ్‌లో టీచర్ల చేతుల్లోనే పిల్లల ఫ్యూచర్ ఉందన్నారు. టీచర్లపై నమ్మకంతోనే ప్రభుత్వ బడుల్లో 88 వేల మంది విద్యార్థులు చేరారని చెప్పారు. విద్యాశాఖలో మార్పులు తెస్తున్నామని, పెండింగ్ ప్రమోషన్లు పూర్తి చేశానన్నారు. బదిలీల సమస్యలకు 315 జీవోతో పరిష్కారం చూపామని తెలిపారు. ప్రతినెల ఫస్ట్ డేట్‌కే జీతాలు ఇస్తున్నామని, పీఆర్సీ సమస్యను కూడా సెట్ చేశామని చెప్పారు. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్లేందుకు సర్కార్ కృషి చేస్తోందన్నారు. "టీచర్లూ.. నాకు రెండేండ్లు టైమ్ ఇవ్వండి.. మీ సమస్యలన్నీ సాల్వ్ చేస్తా" అని రేవంత్ హామీ ఇచ్చారు.

# పేదోళ్ల భూములపై కన్నా?..

## రేవంత్ సర్కార్‌కు రాంచందర్ రావు వార్నింగ్!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5: "సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలపై కాంగ్రెస్ సర్కార్ కన్నేసింది.. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో భూములు గుంజుకునే కుట్ర నడుస్తోంది" అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఫైర్ అయ్యారు. ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో జరిగిన మహాధర్నాలో ఆయన పాల్గొని సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ధరణితో కేసీఆర్ ఎట్లా పతనమయ్యారో.. ఇప్పుడు రేవంత్ కూడా అదే దారిలో పోతున్నారని విమర్శించారు. హైడ్రా, క్యూర్, 22ఏ నిర్ణయాలతో జనం గుబులు పడుతున్నారని, 30 శాతం కమీషన్ల కోసమే రియల్ ఎస్టేట్ దందా నడుస్తోందని ఆరోపించారు. వెంటనే 22ఏ జాబితాపై రివ్యూ చేసి బాధితుల భూములను తొలగించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.



# 'మోదీ మాటంటే స్ఫూర్తి'.. బెల్జియం పీఎం బార్ట్ డె వెవర్ కితాబ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

ప్రపంచం నిండా జియోపాలిటికల్ టెన్షన్ నడుస్తున్న టైమ్‌లో ప్రధాని మోదీ దౌత్యం, లీడర్‌షిప్‌పై బెల్జియం పీఎం బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించిన్రు. "ప్రపంచంలోనే అత్యంత స్ఫూర్తిదాయక, తెలివైన నేతల్లో మోదీ టాప్‌లో ఉన్నారు" అంటూ కితాబిచ్చిన్రు. మోదీతో భేటీ కావడం తనకు గొప్ప గౌరవమన్నారు. ఇతర నేతలు మాట్లాడితే ఆందోళన కలుగుతుందని.. మోదీ మాట్లాడితే ఆయన విజన్ ఫాలో అవ్వాలనే కాన్ఫిడెన్స్ వస్తుందని చెప్పిన్రు. భారత్ ప్రపంచ వేదికపై కీలక శక్తిగా ఎదుగుతోందని, బెల్జియం భారత్‌ను విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందన్నారు. రెండు దేశాల దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక బంధాలను మరింత బలపరుస్తామన్నారు. ట్రంప్ టారిఫ్ పాలసీలను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. అనిశ్చిత నిర్ణయాలు గ్లోబల్ ట్రేడ్‌కు ప్రమాదమని, ఫ్రీ ట్రేడ్‌తోనే అసలైన అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.



# సురేఖ అవుట్.. ఎవరు ఇన్?..

## హైకమాండ్ దగ్గర మ్యాటరే లేదంట!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5**


:కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించిన టైమ్‌లో కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ నడుస్తోంది. కానీ ప్రస్తుతం విస్తరణపై ఎలాంటి చర్చ జరగలేదని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీకి వెళ్లినప్పుడు కూడా కేబినెట్ విస్తరణ టాపిక్ రాలేదని.. కొండా సురేఖ, చిన్నారెడ్డి అంశాలపైనే అధిష్ఠానంతో మాట్లాడినట్టు తెలిపారు. సురేఖను తప్పించడం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమేనన్నారు. ఆపేందుకు ప్రయత్నించినా హైకమాండ్ సీరియస్‌గా ఉండటంతో నిర్ణయం జరిగిపోయిందని చెప్పారు. ప్రస్తుతం విస్తరణపై తమకు ఎలాంటి సమాచారం లేదని, ఎప్పుడు కేబినెట్ విస్తరించాలనేది సీఎం రేవంత్ నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి దక్కుతుందన్న ప్రచారంపైనా తనకు సమాచారం లేదన్నారు. దీంతో సురేఖ ప్లేస్‌లో ఎవరు వస్తారన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది.



# సింధు నీటికి చెక్.. రైతుల పొలాలకు ఫుల్ సపోర్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

చల్లటి ఎడారిగా పేరున్న లద్దాఖ్‌లో నీళ్ల కోసం రైతులు పడుతున్న కష్టాలకు ఓ సొల్యూషన్ దొరికింది. సింధు నదిపై ఉప్షీ దగ్గర రాక్ చెక్‌డ్యామ్ నిర్మించారు. లద్దాఖ్‌లో సింధుపై ఈ తరహా నిర్మాణం చేపట్టడం ఇదే తొలిసారి. సిమెంట్ లేకుండా భారీ రాళ్లు, బండరాళ్లతోనే డ్యామ్ కట్టిన్రు. దీంతో నదిలో నీటిమట్టం దాదాపు 10 అడుగులు పెరిగింది. ఫలితంగా సమీపంలోని పొలాలకు నీటిని మళ్లించడం ఈజీ అయింది. లద్దాఖ్‌లో చలి, పొడి వాతావరణంతో వ్యవసాయం కష్టమే. ముఖ్యంగా వసంతకాలంలో విత్తనాలు వేసే టైమ్‌లో సాగునీటి అవసరం ఎక్కువ. కానీ లోతైన లోయల్లో సింధు నీటిని పొలాలకు పంపింగ్ చేయడం కష్టంగా ఉండేది. ఇప్పుడు ఉప్షీ చెక్‌డ్యామ్‌తో ఆ లఫడా కొంత సెట్ అయ్యే అవకాశం ఉంది.




# ఎస్ఐఆర్ గడువు పెంచండి.. సీఈసీకి సుదర్శన్ రెడ్డి లేఖ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

తెలంగాణలో ఓటర్ల ఎస్ఐఆర్ ప్రక్రియకు ఇంకాస్త టైమ్ ఇవ్వాలంటూ సీఈవో సుదర్శన్ రెడ్డి సీఈసీకి లెటర్ రాసిన్రు. అభ్యంతరాలు, క్లెయిమ్స్‌కు మరో మూడు వారాలు గడువు పెంచాలని కోరిన్రు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కూడా నాలుగు వారాల అదనపు టైమ్ ఇవ్వాలని ఈసీని కోరిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్స్, అభ్యంతరాల గడువు ఈ నెల 16తో ముగియనుంది. పొడిగింపు కోసం పార్టీలు, ఓటర్ల నుంచి విజ్ఞప్తులు రావడంతో సీఈవో ఈ లెటర్ పంపిన్రు. ఇప్పుడు ఈసీ ఎట్లా రియాక్ట్ అవుతుందో ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 47.79 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ కాగా.. 32.39 లక్షల మంది హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన్రు. ఇప్పటివరకు 5.74 లక్షల మందికి హియరింగ్ పూర్తయినట్టు అధికారులు తెలిపిన్రు.

# గురువులకు హామీలు కాదు.. పెండింగ్ లఫడాలు సెట్ చేయండి: బండి సంజయ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

టీచర్ల కన్నీళ్లతో ఏ దేశం, ఏ రాష్ట్రం బాగుపడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. టీచర్స్ డే సందర్భంగా గురువులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆర్థిక ఇబ్బందుల్లోనూ పిల్లల ఫ్యూచర్ కోసం అర్ధాకలితో పనిచేస్తున్నారని కొనియాడారు. పీఆర్సీ, డీఏలు ఇవ్వకున్నా ఓపికగా పాఠాలు చెబుతున్నారని అన్నారు. రిటైర్డ్ టీచర్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరగడం దారుణమన్నారు. సీఎం స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నా.. టీచర్ల కనీస సమస్యలు సెట్ కాకపోవడం శోచనీయమని ఫైర్ అయ్యారు. ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి.. గురువుల సమస్యలు పరిష్కరించడం అనే అసలు పాఠం కాంగ్రెస్ నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. పెండింగ్ బిల్లులు, సమస్యలపై టీచర్స్ డే రోజైనా స్పష్టమైన హామీ ఇవ్వడమే గురువులకు నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.



# శిథిలాల్లో చిక్కినోళ్లకు ఊపిరి..

## నేపాల్‌లో రెస్క్యూ ఆపరేషన్ జోరు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

నేపాల్‌ను అతలాకుతలం చేసిన వరదలు, కొండచరియల బీభత్సం తర్వాత 11 రోజులైనా రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. శిథిలాల కింద చిక్కుకున్నోళ్లను కాపాడేందుకు సైన్యం, ఇంటర్నేషనల్ రెస్క్యూ టీమ్స్ చెమటోడుస్తున్నయ్. శనివారం ఇద్దరిని సజీవంగా బయటకు తీయడంతో ఆశలు చిగురించినయ్. అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు టన్నెల్ నుంచి ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం రక్షించింది. మరోవైపు నువాకోట్‌లో కూలిన ఇంటి శిథిలాల నుంచి 64 ఏళ్ల చండికా శ్రేష్టను సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన చికిత్స కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్‌కు తరలించారు. కాగా వరదలు, కొండచరియల ఘటనల్లో ఇప్పటివరకు 1,344 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం కూడా త్రిశూలీ-3ఏ టన్నెల్ నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా రక్షించిన విషయం తెలిసిందే.



# 35 ఏండ్ల తర్వాత.. అన్న దొరికిండు!

## సర్ లిస్టులో పేరు వెతికితే.. బంధమే దొరికింది!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

ఓటర్ లిస్టు వెరిఫికేషన్ ఇద్దరు అన్నదమ్ములను 35 ఏండ్ల తర్వాత కలిపింది. హరియాణాలోని జింద్ జిల్లాలో ఈ ఎమోషనల్ సీన్ జరిగింది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉంటున్న సీతారామ్.. సర్ వెరిఫికేషన్ కోసం పాత స్కూల్ సర్టిఫికెట్ కావడంతో తన పాత ఊరు మానోహర్‌పూర్‌కు వచ్చిండు. స్కూల్‌లో వివరాలు చెక్ చేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్‌కు తన అన్న దల్బీర్ సింగ్ పేరు చెప్పిండు. ఇక్కడే ట్విస్ట్.. ఆ అధికారి దల్బీర్‌ను వ్యక్తిగతంగా తెలుసు. వెంటనే ఫోన్ చేసి ఇద్దరినీ కలిపిండు. 35 ఏండ్ల తర్వాత అన్నదమ్ములు ఎదురెదురుగా నిలబడి ఆప్యాయంగా హగ్ చేసుకుని కన్నీళ్లు పెట్టుకున్నరు. చిన్నతనంలో పోలియో చికిత్స కోసం పంజాబ్‌కు వెళ్లిన సీతారామ్ అక్కడే ఉండిపోయి, చివరకు ఉద్యోగం సంపాదించుకుని జీవితం కొనసాగించాడు. సర్ వెరిఫికేషన్ పుణ్యమా అని ఇన్నాళ్ల తర్వాత అన్నను కలుసుకున్నాడు.

# మసీదు కూల్చివేతపై ఎస్పీ ఫైర్..

## 'బీజేపీకి ఇంకా 100 రోజులే!'


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**



యూపీలో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ బీజేపీ--ఎస్పీ మధ్య ఫైటింగ్ ముదిరింది. సహరాన్‌పూర్‌లో ప్రభుత్వ భూమిపై నిర్మించిన మసీదును యోగి సర్కార్ శనివారం తెల్లవారుజామున 4 గంటలకు బుల్డోజర్‌తో కూల్చేసింది. దీనిపై ఎస్పీ నేత అమీక్ జామీ సర్కార్‌పై మండిపడ్డారు. "గాజాలో లెక్క మసీదులు కూలుతున్నయ్.. ముస్లింలను పరాయివాళ్లుగా చూస్తున్నరు" అంటూ ఫైర్ అయ్యారు. చట్టపరంగా అవకాశం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మసీదులకు హిందువులు, దేవాలయాలకు ముస్లింలు సహకరించిన దేశంలో మతాల మధ్య చిచ్చు ఎందుకని ప్రశ్నించారు. ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కూడా బీజేపీపై విరుచుకుపడ్డారు. ఇతర మతాలను గౌరవించనోళ్లు నిజమైన సనాతనులు కాదన్నారు. "బీజేపీ ఓడిపోతేనే అన్నీ సెట్ అవుతయ్.. ఇంకా 100 రోజులే" అంటూ వార్నింగ్ ఇచ్చారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/





# ఫస్ట్ కంటెస్టెంట్ ఫిక్స్..
## బిగ్‌బాస్‌లోకి ఝాన్సీ ఎంట్రీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:**

బిగ్‌బాస్ తెలుగు సీజన్-10కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. రేపు 6న ఆదివారం సాయంత్రం 7 గంటలకు గ్రాండ్ లాంచ్‌కు రంగం సిద్ధమైంది. ఇక హౌస్‌లోకి అడుగుపెట్టే తొలి కంటెస్టెంట్ ఎవరో క్లారిటీ వచ్చేసింది. జానపద సింగర్ ఝాన్సీ బిగ్‌బాస్‌లోకి ఎంట్రీ కొట్టనుంది. 'అగ్నిపరీక్ష-2'లో దూకుడైన ఆటతో అదరగొట్టిన ఝాన్సీ.. గ్రాండ్ ఫినాలేలో 'టికెట్ టు బిగ్‌బాస్' గెలుచుకుంది. దీంతో సీజన్-10లో తొలి కంటెస్టెంట్‌గా ఆమె బెర్త్ ఖాయం చేసుకుంది. రేపు గ్రాండ్ లాంచ్‌లో ఝాన్సీ హౌస్‌లోకి అడుగుపెట్టనుంది.



# లెహంగాలో ఆకాంక్ష.. పక్కా దైవీ లుక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:**

లేత గోధుమరంగు ఎంబ్రాయిడరీ లెహంగాలో ఆకాంక్ష సింగ్ ఫుల్ హుందాగా మెరిసిపోయింది. సున్నితమైన అద్దాల పని, పూల డిజైన్లతో కూడిన ఈ లెహంగాలో అమ్మడి అందం మరింత ఇనుమడించింది. గులాబీ, తెల్ల పూలతో అలంకరించిన జడకు ట్రెడిషనల్ ఆభరణాలు తోడవ్వడంతో లుక్ అదిరిపోయింది. చేతిలో గులాబీ తామర పువ్వు పట్టుకుని, మృదువుగా నవ్వుతూ కనిపించిన ఆకాంక్ష.. అచ్చం దేవకన్యలా ఫీల్ ఇచ్చింది. ఆమె సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.

# సీక్విన్ గౌనులో సోఫీ..
## ఫుల్ జల్వా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:**

జీక్యూ ఇండియా ఈవెంట్‌లో బాలీవుడ్ బ్యూటీ సోఫీ చౌదరి ఫుల్ అట్రాక్షన్‌గా నిలిచింది. రోహిత్ గాంధీ, రాహుల్ ఖన్నా డిజైన్ చేసిన నలుపు రంగు సీక్విన్ కట్-అవుట్ గౌనులో అమ్మడు అదిరిపోయే లుక్‌తో దర్శనమిచ్చింది. గ్లామర్, స్టైల్ కలిపి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. సోఫీ లుక్ చూసిన ఫ్యాషన్ లవర్స్ 'వాహ్.. క్యా జల్వా!' అంటూ ఫిదా అయ్యారు. ఈవెంట్‌లో కెమెరాలన్నీ ఆమెవైపే తిరగడంతో అమ్మడి గ్లామర్ టాక్ ఆఫ్ ది ఈవెంట్‌గా మారింది.







# వరదొచ్చినా పెళ్లి ఆగలే..
## నీళ్లలోనే నికాహ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

'కళ్యాణమొచ్చినా.. కక్కొచ్చినా ఆగవు' అన్న సామెతకు ఫిలిప్పీన్స్‌లో ఓ జంట పక్కా ఎగ్జాంపుల్ ఇచ్చింది. భారీ వర్షాలు, వరదలు రోడ్లను ముంచెత్తినా.. గలాంగ్-గిల్బర్ట్ జంట మాత్రం పెళ్లి ముహూర్తాన్ని వాయిదా వేయలేదు. చుట్టూ మోకాళ్ల లోతు నీళ్లున్నా.. కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువుల సమక్షంలో చర్చిలోనే పెళ్లి తంతు కంప్లీట్ చేసుకున్నారు. ప్రకృతి అడ్డంకులను లైట్ తీసుకుని నవ దంపతులు ఒక్కటైన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'మనసుంటే మార్గం ఉంటది' అంటూ నెటిజన్లు ఈ జంటపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ వెడ్డింగ్ తమ జీవితంలో మరపురాని జ్ఞాపకంగా మిగిలిపోతుందని కామెంట్లు చేస్తున్నారు.



# లిప్‌లాక్‌తో లవ్ షాక్..
## 'మెట్రో లవర్' ఫస్ట్ లుక్ షేక్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:టాలీవుడ్‌లో సరికొత్త కథలతో దూసుకెళ్తున్న ఈగల్ ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ మరో ఇంట్రెస్టింగ్ మూవీతో జల్వా చూపించేందుకు రెడీ అయింది. ప్రొడక్షన్ నంబర్-2గా తెరకెక్కుతున్న సినిమాకు 'మెట్రో లవర్' టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. పోస్టర్‌లో హీరో నరేన్ వనపర్తి, సాహితి ఆవంచ గట్టిగా హగ్ చేసుకుంటూ లిప్‌లాక్ ఇవ్వడంతో యూత్‌లో ఫుల్ క్యూరియాసిటీ పెరిగింది. మెట్రో సిటీ బ్యాక్‌డ్రాప్‌లో డైరెక్టర్ మహేష్ నాంపల్లి ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నారు. మాల్యా కందుకూరి నిర్మిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమ్మురేపుతుండగా, సినిమా కోసం యూత్‌లో ఇంట్రెస్ట్ పెరిగింది.

# గ్రీన్ లెహంగాలో ప్రజ్ఞా.. ఫుల్ స్టైలిష్ జల్వా!?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:**

లేత ఆకుపచ్చ రంగు పూల లెహంగా తరహా డ్రెస్‌లో ప్రజ్ఞా నయన్ సిన్హా ఫుల్ స్టైలిష్‌గా దర్శనమిచ్చింది. హై-నెక్ క్రాప్ టాప్‌కు నడుము బెల్ట్ జోడించి, కాన్ఫిడెంట్‌గా పోజిచ్చిన అమ్మడి లుక్ అదిరిపోయింది. మొబైల్ క్లిక్‌లోనూ ఆమె నేచురల్ చార్మ్ ఏ మాత్రం తగ్గలేదు. సింపుల్‌గా ఉన్నా స్టైల్‌లో మాత్రం దుమ్మురేపిన ఈ లుక్ చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు.




# బొమ్మనే తల్లనుకుంది.. లేగదూడ తపనకు కన్నీళ్లు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**

ఆకలికి రూపం తెలీదు.. అమ్మ ప్రేమకు హద్దే ఉండదు.. విజయ డెయిరీ పాల వ్యాన్ వెనుక అతికించిన ఆవు బొమ్మ ఓ లేగదూడను కంటతడి పెట్టించేలా చేసింది. తల్లికి దూరమైన ఆ పసి జీవం.. వ్యాన్‌పై ఉన్న ఆవు చిత్రాన్ని నిజమైన తల్లిగా భావించి
, పొదుగు దగ్గర నోరు పెట్టి పాలు తాగేందుకు తెగ ప్రయత్నించింది. ఎంత చేసినా పాలు రాకపోవడంతోనూ విషయం అర్థం కాక అదే దగ్గర ఉండిపోయింది. ఈ హృదయవిదారక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమ్మ కోసం మూగజీవి పడే తపన చూస్తే గుండె తరుక్కుపోతుంది' అంటూ నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాగాల మధ్య రచ్చ..'జగమే సంగీతం' ఎలా ఉందంటే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 5:**



సంగీతం అంటే విశ్వనాథ్ గారి సినిమాలు, 'రుద్రవీణ' గుర్తొస్తాయి. అదే కోవలో వచ్చిన వెబ్‌సిరీస్ 'జగమే సంగీతం' సంగీతం, సంప్రదాయం, ఆధునికత మధ్య పోరును చూపిస్తుంది. గోదావరి తీరంలో కర్ణాటక సంగీత దిగ్గజం శాస్త్రి (ప్రకాశ్ రాజ్) తన మనవడు బాలును వారసుడిగా తీర్చిదిద్దుతుంటాడు. అయితే మోడ్రన్ పాప్ సింగర్ పల్లవితో ప్రేమలో పడిన బాలు.. తాతయ్య సిద్ధాంతాలకు, తన ఇష్టాలకు మధ్య నలిగిపోతాడు. మరోవైపు త్యాగరాజు (శ్రీకాంత్) విసిరిన సవాల్ కథను మలుపు తిప్పుతుంది. 'బందిష్ బాండిట్స్'కు తెలుగు రీమేక్ అయిన ఈ సిరీస్‌లో గోదావరి నేటివిటీ, కర్ణాటక సంగీతం బాగా వర్కౌట్ అయ్యాయి. డైలాగులు, ఉపకథలు ఆకట్టుకున్నా.. ఎమోషనల్ డెప్త్, స్క్రీన్‌ప్లే కొన్నిచోట్ల స్లోగా అనిపిస్తుంది. సంగీత ప్రియులకు మాత్రం ఓకే వాచ్.

# ఆకాశం నుంచి సాగర్ లోకానికి.. సముద్రంలో ఎయిర్‌బస్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 5:**



విమానం ఆకాశంలో ఎగరడం కామన్.. కానీ టర్కీలో ఓ భారీ ఎయిర్‌బస్ మాత్రం సముద్రం అడుగున దర్జాగా సెటిల్ అయింది.. టూరిజం పెంచడంతో పాటు సముద్ర జీవులకు ఆవాసంగా మార్చేందుకు అధికారులు ఏ300 ఎయిర్‌బస్‌ను కుషాదసి తీరంలో 22 మీటర్ల లోతులో ముంచేశారు. 54 మీటర్ల పొడవున్న ఈ విమానం 2016లో సాగర్‌లోకి దిగింది. ప్రమాదకరమైన భాగాలన్నీ తొలగించి సముద్రంలో బలంగా ఫిక్స్ చేశారు. ఇప్పుడు ఇది కృత్రిమ రీఫ్‌గా మారి సముద్ర జీవులకు అడ్డాగా నిలుస్తోంది. మరోవైపు డైవర్లకు కాక్‌పిట్‌లోకి వెళ్లి సీట్లలో కూర్చునే ఛాన్స్ దొరుకుతోంది. దీంతో ఈ 'అండర్‌వాటర్ ఎయిర్‌బస్' ఇప్పుడు టూరిస్టులకు ఫుల్ అట్రాక్షన్‌గా మారింది.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396